Code : 007

**SAMPLE QUESTION PAPER – (APR '2011 – SEP '2011)**
**FIRST TERM SUMMATIVE ASSESSMENT**
**SUBJECT —TELUGU**

**CLASS — IX**

**Time : 3 Hrs.** **Max. Marks — 90**

---

<u>భాగం – ఎ</u>

**1.** కింది గద్యాంశాన్ని చదివి, దిగువనీయబడిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి. **6 X 2 = 12**

విప్రులంతా పాండవులను ఆశీర్వదించి వెళ్ళిపోయారు. బాహ్య పరివారం అంతా వీడ్కోలు పొంది వెళ్ళారు. విప్రుడగు ధౌమ్యుడు, పాండవులు, ద్రౌపదీ కొంత దూరం వెళ్ళి ఆ రాత్రి అక్కడ విశ్రమించారు. రాత్రి ధర్మరాజు భవిష్యత్కార్యక్రమం గూర్చి ప్రస్తావించాడు. మత్స్య దేశపు రాజు విరాటుడు సద్ధర్మ వర్తి. అతని కొలువులో తగిన పనులు చేస్తూ కాలక్షేపం చేద్దాం అన్నాడు. అపుడు అర్జునుడు అన్నగారి పూర్వ వైభవం, ప్రస్తుత దీన స్థితి తలచుకొని ధర్మరాజుతో నీవు ఎపుడూ ఇతరులను కొలిచి ఎరుగవు. విరాటుని కొలువులో ఎట్లా ఉండగలవు, అన్నాడు. ధర్మ రాజు వెంటనే సన్యాసి వేషం దాల్చి గౌరవంతో పుణ్య కథలు వినిపిస్తుంటాను. ఒక్కొక్కప్పుడు అతనితో మృదు దూత్యంతో క్రీడిస్తాను. నా దగ్గరున్న రకరకాల పాచికలు చూపిస్తాను. కంకుడనే పేరుతో వర్తిస్తాను. నా పూర్వ చరిత్ర అడిగితే ధర్మ రాజు దగ్గర ఉండేవాడినని చెబుతాను. అన్నాడు. వలలుడనే పేరుతో భీముడు వంటలవానిగానూ, బృహన్నల అనే పేరుతో అర్జునుడు నాట్య గురువుగానూ, దామ్రగంధి పేరుతో నకులుడు, అశ్వ శిక్షకుడుగాను, తంత్రీపాలుడనే పేరుతో సహదేవుడు గోరక్షకుడుగాను విరాటునికొలువులో చేరతామన్నారు.

ప్రశ్నలు :

**i.** పాండవులతో వెళ్ళిన విప్రుడెవరు ?

అ. ధౌమ్యుడు ఆ. సౌమ్యుడు
ఇ. వీరుడు ఈ. శూరుడు

**ii.** విరాటుడెవరు ?

అ. హస్తినాపుర రాజు ఆ. మగధదేశపు రాజు
ఇ. మత్స్యదేశపు రాజు ఈ. సింధుదేశపు రాజు

**iii.** అర్జునుడు ఏది తలుచుకొనెను ?

అ. ధర్మజుని పూర్వ వైభవం – ప్రస్తుత దీన స్థితి
ఆ. ధర్మజుని నేటి వైభవం – నాటి స్థితి
ఇ. రామరాజు వైభవం – గౌరవం
ఈ. అర్జుని వైభవం – గాంభీర్యం

**iv.** విరాటురాజు వద్ద అర్జునుడు ఎలా చేరడానికి సిద్ధపడెను.

అ. తలలుడనే పేరుతో నాట్య గురువు

ఆ. వలలుడనే పేరుతో ఆచార్యుడు

ఇ. బృహన్నల పేరుతో నాట్య గురువు

ఈ. కాలుడనే పేరుతో నాట్యాచార్యుడు

**v.** నకుల,సహదేవులు విరాటుని కొలువులో ఎలా చేరడానికి సిద్ధపడ్డారు ?

అ. నకులుడు దామ్రగంధి పేరున అశ్వశిక్షకుడగా, తంత్రీపాలుడనే పేరుతో సహదేవుడు గోరక్షకుడుగా సిద్ధపడ్డారు.

ఆ. సోమ గంధి పేరుతో నకులుడు, గోపాలుడు పేరుతో సహదేవుడు.

ఇ. రామ గంధి పేరుతో సహదేవుడు, అశ్వ శిక్షకుడుగా నకులుడు.

ఈ. కామగంధి పేరుతో సహదేవుడు, తంత్రీ పాలుడుగా నకులుడు.

**vi.** అ. **"**కొలువు**"** అనే పదానికి అర్థం రాయండి.

అ. సేన – సభ

ఆ. సభ – సదనం

ఇ. వదనం – వందనం

ఈ. వందనం – నందనం

ఆ. విప్రుడు అనే పదానికి పర్యాయపదం రాయండి.

అ. దానవుడు – బాపడు

ఆ. గాయకుడు – సాధువు

ఇ. బ్రాహ్మణుడు – బాపడు

ఈ. మానవుడు – మనిషి

<u>భాగం – బి</u>

**2.** నేటి విద్యా విధానంలో కంప్యూటర్ విద్య ఆవశ్యకాన్ని వివరిస్తూ నీ మిత్రునకొక లేఖ రాయండి. **1 X 8 = 8**

**3.** ఈ కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి నూటఎనభై **(180)** పదాలకు మించకుండా వ్యాసం రాయండి. **1 X 10 = 10**

**1.** మద్యపాన నిషేధం

**2** దేశ భాషలందు తెలుగులెస్స

**3.** అణుశక్తి

**4.** వన్యప్రాణి సంరక్షణ

భాగం - సి

**4.** కింది సూత్రం చదివి, ప్రశ్నల కింద ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన ఒక సమాధానం గుర్తించి రాయండి. **1X 5 = 5**

**i.** " ఏమ్యాదులు" అనగా ....

**1).** నేను, నీవు, ఏమి, మరి,

**2).** ఏమి, మరి, కిషష్ఠి మొదలైనవి

**3).** ఏమి, అది, మేము

**4).** కావ్యం, నాట్యం

**ii.** " ఇత్తు " అనగా .....

**1).** హ్రస్వ అకారం

**2).** హ్రస్వ ఇకారం

**3).** దీర్ఘ అకారం

**4).** దీర్ఘ ఉకారం

**iii.** ఉకారసంధికి ఉదాహరణ

**1).** ఏమంటివి

**2).** రాముడితడు

**3).** రామయ్య

**4).** సీతమ్మ

**iv.** బహుళము అనగా

**1).** వికల్పం, నిషేధం

**2).** నిత్యం, వికల్పం

**3).** నిషేధం, వికల్పం

**4).** నిత్య, నిషేధ, వైకల్పిక అన్య విధాలు

**v.** అత్తునకు సంధి బహుళమా ?

**1).** కాదు

**2).** వికల్పం

**3).** నిత్యం

**4).** బహుళము

**5.** కింది పదాలను చదివి, వాటి దిగువ ఇచ్చిన సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి. **3 X 1 = 3**

**i.** "శేషుడు"

**1).** శేషాహి, వారాహి

**2).** ఆది శేషుడు, శేషాహి

**3).** విష్ణువు, వెన్నుడు

**4).** కృష్ణుడు, కన్నయ్య

ii. “ భూరుహము”

1). తరువు – చెరువు

2). వృక్షము – చెట్టు

3). చెట్టు – బొట్టు

4). భూమి – ధరణి

iii. “పృథివి”

1). భూమి – ధరణి

2). ఆకాశం – నభము

3). వాయువు – గాలి

4). అబ్ధి - సంద్రం

**6.** కింద ఇచ్చిన ప్రకృతికి–వికృతి, వికృతికి–ప్రకృతి పదాలను గుర్తించి రాయండి. **4 x ½ = 2**

i. ‘వినాయకుడు’

1). చందురుడు 2). గరుడుడు

3). వెనకయ్య 4). వెంకయ్య

ii. ‘యమున’

1) రమణ 2) భువన

3) జమున 4). కమన

iii. ‘మతి’

1). మది 2). వది

3). నది 4). పది

iv. ‘సత్త్వము’

1). రతనం 2). సత్తువ

3). సత్తి 4). నత్తి

**7.** కింది పదాలకు సరైన వ్యతిరేక పదాలను గుర్తించి రాయండి. **4 X ½ = 2**

i. ‘ ఆశ్రయం’

1). ఆశ్రమం 2). నిరాశ్రయం

3). విక్రయం 4) క్రియం

ii. ‘ఆశ’

1). పతనం 2). రతనం

3). నిరాశ 4). దురాశ

iii. ‘అమృతం’

1). మృతం 2). విషం

3). సుకృతం 4). కృతం

**iv.** 'నిరాడంబరం'

**1).** అంబరం  **2).** ఆడంబరం

**3).** పంజరం  **4).** తిమిరం

**8.** కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంతవాక్యాలలో ప్రయోగించండి. **2 X 2 = 4**

**1).** కనులవిందు

**2).** అందెవేసిన చేయి

**3).** ఆణిముత్యం

**4).** కొట్టినపిండి

**9.** కింది సామెతలలో నాలిగింటికి అర్థాలు రాయండి. **4 X 1= 4**

**1.** పూవు పుట్టగానే పరిమళిస్తుంది.

**2.** పిండి కొద్ది రొట్టె

**3.** నిండుకుండ తొణకదు

**4.** దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి.

**5.** కూసేగాడిద వచ్చి మేసేగాడిదను చెరచినట్లు.

**6.** గాలిలో దీపం పెట్టి దేవుడిదే భారం అన్నట్లు.

**7.** ఎంత చెట్టుకు అంత గాలి.

**8.** కంచే చేనుమేస్తే కాపేమి చేయు.

## <u>భాగం – డి</u>

**10.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 X 4 = 4**

**i.** రచయిత స్వానుభవం వల్ల నేర్చుకున్న జీవిత సత్యం ఏమిటి ?

**ii.**పిల్లలు కొండలోయలో ఏం చూసారు ? దానితో ఏం చేసారు ?

**11.** కిందివానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. **1 X 2 = 2**

**i.** పిఠాపురం కోటలో రామకృష్ణశాస్త్రి చేసిన అష్టావధానంలో పృచ్ఛకుల పేర్లు పేర్కొనండి.

**ii.** రచయిత చెప్పిన జీవిత సూత్రం ఏమిటి ?

**12 .** కింది వానిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి. **2 X 3 = 6**

**i.** స్వానుభవం వల్ల ఈ జీవిత సత్యం నేర్చుకొన్నాను.

**ii.** పండితులు కనక మానాలొడ్డుకున్నారు.

**iii.** రెక్కలకష్టం ఒక్కటే మానవుని సొంతం

**iv.** బుర్రలు బ్రద్దలు కొట్టుకొని ఆలోచించి కూడా దాని తలాతోకా తేల్చ లేక పోయారు.

**13.** కింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థం రాయండి. **1 X 8 = 8**

**1.** ఆమందాకిని యాత్రివేణి వలనం బాబాహ్య కక్ష్యా స్థలం
బామధ్యాంతర కక్ష్యలా విమల దివ్య జ్యోతిరుజ్జృంభణ
శ్రీ మద్విశ్వ పతీశ లింగము మదిం జింతింపఁగాశీ మహా
గ్రామం బిప్పుడు నాకనుంగవకు సాక్షాత్కారముంగైకొనున్

**2.** జలరుహనాభు డిట్లు రభసంబున నందన పారిజాతముం
బలిమిఁ బెకల్చి యెత్త విటపంబుల ప్రేలు దుకూల పల్లవం
బుల వడిఁబట్టి యీడ్చుఁగొని పోవగ నీక పెనంగులీలఁగ
ల్పలతిక లెల్ల వల్లభలు ప్రాణ విభు బెడఁబాయ నేర్తురే

**14.** కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. **1 X 4 = 4**

**i.** శివధనువు ఎలా విరిగింది ? అపుడేం జరిగింది ?

**ii** వ్యాసుడు కాశిని విడవడానికి అగస్త్యుడు ఊహించిన కారణాలేమిటి ?

**15.** కింది వానిలో రెండింటికి అర్థ సంధర్భాలు రాయండి. **2 X 3 = 6**

**i.** "నాకనుంగవకుం సాక్షాత్కారముం గైకొనున్ "

**ii.**"నటియించె నభీష్ట వస్తుదాయక తరుచక్రవర్తి ".

**iii.** నా ముద్దుగూతు నీ మహితాత్మున కిచ్చెద.

**iv.** బలభేది విన్న మేలే నీకున్.

**16.** కింది వానిలో <u>రెండు ప్రశ్నలకు </u>వ్యాస రూప సమాధానాలు రాయండి. **2 X 5 =10**

**i.** రాయల బాల్యం. విద్యాభ్యాసం వివరించండి.

**ii.** సత్యలింగం నాయకర్ బాల్యంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించండి

**iii.** సత్య లింగం నాయకర్ ముందు చూపును వివరించండి.

**iv.** రాయల పాలనా దక్షతను వివరించండి.

**********************